"మధురమైన పిల్లలూ - తండ్రి నుండి జీవన్ముక్తి యొక్క వారసత్వాన్ని ప్రాప్తి చేసుకునేందుకు మాయ యొక్క సర్వ బంధనాల నుండి ముక్తులుగా అవ్వండి, ఇక్కడ జీవన్ముక్తులుగా ఉన్నవారే అక్కడ జీవన-ముక్తి పదవిని పొందుతారు"

ప్రశ్న:- ఈ జ్ఞానపు బీజము అవినాశీ అయినది - ఎలా?

జవాబు:- ఈ జ్ఞానము ద్వారా సూర్యవంశీ మరియు చంద్రవంశీ రాజధాని స్థాపనవుతుంది, ఆ రాజధాని చాలా పెద్దది. ఏ ఆత్మలైతే ఒక్కసారైనా జ్ఞానాన్ని తీసుకుంటారో, వారు మధ్యలో వదిలి వెళ్ళిపోయినా కానీ, మళ్ళీ వారు చివర్లో వచ్చేస్తారు, ఎందుకంటే వారు కూడా రాజధానిలోకి రావాల్సిందే. ఎవరిలోనైతే కొద్దిగా జ్ఞానపు బీజం పడినా, వారు వచ్చేస్తారు, వెళ్ళలేరు. ఈ విషయమే జ్ఞానము అవినాశీ అని నిరూపిస్తుంది.

పాట:- భోళానాథుని కన్నా అతీతమైనవారు... (భోలేనాథ్ సే నిరాలా...)

ఓం శాంతి. పిల్లలు ఇప్పుడు తమ భోళానాథుడైన ప్రాణేశ్వరుని సమ్ముఖంలో కూర్చున్నారు. మరియు ఈ అనంతమైన యజమాని అయిన భోళానాథుని ద్వారా తమకు మళ్ళీ స్వర్గ వారసత్వం లభిస్తుందని మంచి రీతిలో తెలుసు. బుద్ధి అక్కడికి వెళ్ళిపోతుంది, తప్పకుండా తండ్రి ద్వారానే మనం తండ్రి ఇంటికి వెళ్తాము. ఏ విధంగానైతే ప్రియుడు ప్రేయసినీ పిలవడానికి వస్తారో, అలా తండ్రి పిలవడానికి వచ్చారు. ఒక్క ప్రియుడు వచ్చి ప్రేయసులందరినీ పుష్పాలుగా తయారుచేస్తారు. వారి పేరే - పతిత-పావనుడు. కానీ పిల్లలు తండ్రిని మర్చిపోతారు. ఇలా మర్చిపోవడం కూడా డ్రామాలో ఉంది. తండ్రి వచ్చి అన్ని రహస్యాలను అర్థం చేయిస్తారు. భాగ్య సితారలైన మీ పదవి తండ్రి కన్నా ఉన్నతమైనది. ఏ విధంగానైతే తండ్రి బ్రహ్మాండానికి యజమానిగా ఉన్నారో, అలా మీరు కూడా బ్రహ్మాండానికి యజమానులు. మీరు కూడా తండ్రినైన నాతో పాటు ఉండేవారు. మళ్ళీ పిల్లలైన మీరు పాత్రను అభినయించాల్సి ఉంటుంది. మీకు తెలుసు - మనం వైకుంఠనాథులుగా అయ్యేందుకు త్రిలోకనాథుని వద్దకు వచ్చాము. తండ్రి అంటారు - పిల్లలూ, మీరు కూడా ఈ సమయంలో త్రిలోకనాథులుగా ఉన్నారు, అలాగే నేను కూడా త్రిలోకనాథునిగా ఉన్నాను. మళ్ళీ సత్యయుగం వచ్చినప్పుడు, దానికి నాథులుగా మీరు అవుతారు, నేను అవ్వను. ఆత్మలైన మిమ్మల్ని రావణుడి దుఃఖాల నుండి విడిపించడానికే నేను వస్తాను. రావణుడి నుండి మీకు చాలా దుఃఖం లభించింది. డ్రామానైతే పిల్లలు అర్థం చేసుకున్నారు. ఇందులో నాలుగు యుగాలు కాదు, కానీ ఐదు యుగాలు ఉన్నాయి. నాలుగు పెద్దవి, ఒకటేమో సంగమయుగము లీప్ యుగము. ఈ జ్ఞానము కూడా పిల్లల ధ్యాసలో ఉండాలి ఎందుకంటే మీరు జ్ఞానసాగరుని పిల్లలుగా అయ్యారు. భక్తి మార్గంలో వారి మహిమ చేయడం జరుగుతుంది. మీరు జ్ఞానసాగరులు, శాంతిసాగరులు అని. ఈ మహిమ మళ్ళీ వైకుంఠనాథునికి జరుగదు. వారిని - సర్వ గుణ సంపన్నులు, 16 కళల... అని అంటారు. ఈ కలియుగంలోనైతే అటువంటివారు ఉండరు, కావున తప్పకుండా అలా తయారుచేసేవారు ఎవరో వచ్చి ఉంటారు. కావున స్వర్గానికి యజమానులుగా కేవలం మీరే అవుతారు. ప్రవృత్తి మార్గాన్ని చూపించడానికి బ్రహ్మా, విష్ణు, శంకరులు - సూక్ష్మవతనవాసీ దేవతలు ఎవరైతే ఉన్నారో, వారిని కూడా యుగళ్ గా చూపిస్తారు. కావున స్వర్గం కూడా ఇక్కడే ఉంటుంది. బ్రాహ్మణ వర్ణం నుండి మీరు దేవతా వర్ణంలోకి వస్తారు, ఆ తర్వాత క్షత్రియ వర్ణంలోకి వస్తారు.

తెలివైన పిల్లలు ఎవరైతే ఉంటారో వారు మంచి రీతిలో చదువుపైన అటెన్షన్ పెడతారు. అజ్ఞాన కాలంలో కూడా కొడుకు జన్మించినప్పుడు వారసుడు వచ్చారని భావిస్తారు. మీరు కూడా మమ్మా-బాబా అని అంటున్నారంటే వారసులు అయినట్లు కదా. ఏ విధంగానైతే గాంధీని బాపూజీ అని అనేవారు, ఆ మాటకొస్తే భారత్ లో మాతా-పిత అని ఎంతో మందిని అంటారు. వృద్ధులను పితాజీ అని అంటారు. కేవలం అలా నామమాత్రంగా అంటారు. వీరైతే అందరికీ బాపూజీ. ప్రాణేశ్వరుడు అనగా ఆత్మలందరికీ తండ్రి ఈశ్వరుడు అని అర్థము. తండ్రి అని అనడంతో వారసత్వపు సంతోషం మనసులోకి వస్తుంది. ఆ అనుభూతి కలుగుతుంది. పిల్లలైన మీకు కూడా నంబరువారు పురుషార్థం అనుసారంగా అనుభూతి కలుగుతుంది. తప్పకుండా అనంతమైన తండ్రి వచ్చి రాజయోగాన్ని నేర్పిస్తారు. బ్రహ్మా, విష్ణు, శంకరులైతే రాజయోగాన్ని నేర్పించలేరు. భగవానువాచ. దేవీ-దేవతలు దైవీ గుణాల కల మనుష్యులు మాత్రమే. పరమేశ్వరుడు అనగా గాడ్ ఫాదర్. భారత్ లో కూడా - పరమపిత పరమాత్మ, సుప్రీం గాడ్ ఫాదర్ అని అంటారు, అప్పుడు బుద్ధి పైకి వెళ్ళిపోతుంది ఎందుకంటే - తండ్రి పైన ఉంటారని తెలుసు. ఇప్పుడు పిల్లలైన మీరు అర్థం చేసుకుంటారు - మనం కూడా అక్కడ నివసించేవారము. ఇప్పుడు మనం ఆ ప్రాణేశ్వరుని సమ్ముఖంలో కూర్చున్నాము. తండ్రి సమ్ముఖంలో

స్మృతిని ఇప్పిస్తారు కావున మీరు ఏమని నిశ్చయం ఏర్పరచుకుంటారంటే - తప్పకుండా వీరేమీ సాధువు-మహాత్మ కాదు, మనం మాతా-పితల సమ్ముఖంలో కూర్చుని ఉన్నాము. వారికి చెందినవారిగా ఎందుకు అయ్యారు? మాతా-పితల నుండి భవిష్య 21 జన్మల వారసత్వాన్ని తీసుకునేందుకు. ఒకవేళ నిశ్చయం లేకపోతే ఎందుకు కూర్చుని ఉన్నారు? కారణం కావాలి. పరిచయం లేకుండా ఎవరూ ఎవరి సమ్ముఖంలో కూర్చోలేరు. ప్రపంచంలోనైతే పరస్పరం ఒకరి పరిచయం ఒకరికి ఉంటుంది - వీరు సన్యాసి, వీరు గవర్నర్... అని. ఇక్కడ ఈ తండ్రి గుప్తంగా ఉన్నారు. పరమపిత పరమాత్మ పరంధామ నివాసి అని భావించినప్పుడు, మరి అందులో సర్వవ్యాపి అన్న విషయము రానే రాదు. ఓ గాడ్ ఫాదర్ అని ఆత్మ తలచుకుంటుంది. వారు స్వయమే పరమాత్మ అయితే మరి ఎందుకు పిలుస్తారు? ఇది అర్థం చేసుకోవాల్సిన చాలా చిన్న విషయము. కానీ మాయ ఎలా తయారుచేస్తుందంటే అసలేమీ అర్థం చేసుకోరు. నోటితో ఏదైతే చెప్తున్నారో, దానినే నమ్మడం లేదు. మాయ సంశయబుద్ధి కలవారిగా చేసేస్తుంది. ఓ గాడ్ ఫాదర్ అని కూడా పిలుస్తూ ఉంటారు, మళ్ళీ నేనే తండ్రిని అని అనేస్తారు, అటువంటప్పుడు ఎందుకు పిలుస్తారు? తండ్రి అనైతే కొడుకే అంటారు. ఒక్కరినే స్మృతి చేయాలి. ఇప్పుడు మీరు సమ్ముఖంగా కూర్చున్నారు. మీకు తెలుసు - మనం పరమపిత పరమాత్మకు చెందినవారిగా అయ్యాము. వారి నుండి వారసత్వాన్ని తీసుకుంటాము. ఇప్పుడిక మర్చిపోరు కదా.

తండ్రి అంటారు - పిల్లలూ, అశరీరులుగా అవ్వండి, పవిత్రంగా అవ్వండి. నేను మిమ్మల్ని తీసుకువెళ్ళడానికి వచ్చాను. నిర్గుణుడినైన నాలో ఏ గుణమూ లేదు అని దేవతల ఎదురుగా పాడుతారు కూడా. దేవతల మహిమను గాయనం చేస్తారు, స్వయాన్ని నీచులుగా, పాపులుగా భావిస్తారు. తప్పకుండా మొదట సంపూర్ణ నిర్వికారీ ప్రపంచము ఉండేది. దానిని స్వర్గము, శివాలయము అని అనేవారు. అది శివబాబా ద్వారా స్థాపన చేయబడ్డ స్వర్గము. స్వర్గము ఉంటుంది అని భారతవాసులకు తెలుసు. కానీ భారత్ స్వర్గంగా ఉండేదని, ఆది సనాతన దేవీ-దేవతలు రాజ్యం చేసేవారు అనేది మర్చిపోయారు. ఎవరైనా మరణిస్తే స్వర్గస్థులయ్యారు అని అంటారు. స్వర్గమైతే సత్యయుగంలో ఉంటుంది. కలియుగములో ఏమైనా ఉంటుందా. స్వర్గస్థులయ్యారు అని వార్తాపత్రికల్లో వ్రాసినప్పుడు, స్వర్గము ఎక్కడ ఉంటుంది? అని మీరు అడగండి. పరంధామంలో పరమాత్మ వద్దకు వెళ్ళారు, అదే స్వర్గము అని అనుకుంటారు. లేదంటే నిర్వాణధామానికి వెళ్ళారు అని అంటారు లేకపోతే జ్యోతి జ్యోతిలో కలిసిపోయింది అని అంటారు. ఆ పదాలకు ఎంత తేడా ఉంది. దానిని బ్రహ్మ మహాతత్వము అని అంటారు. ఇది ఆకాశ తత్వము. దీనిని మహా తత్వము అని అనరు. మహతత్వము అంటే - బ్రహ్మ మహతత్వము, బ్రహ్మాండము, అక్కడ ఆత్మలైన మనం అండాకారంలో ఉంటాము. తండ్రి కూడా అక్కడ ఉంటారు. దానిని పరంధామము అని అంటారు. ఇకపోతే బ్రహ్మ తత్వంలో ఎవరూ లీనమవ్వలేరు. పిల్లలు సమ్ముఖంలో కూర్చుని ఉన్నారు కావున ఎన్నో పాయింట్లు అర్థం చేయించడం జరుగుతుంది. భక్తులైతే భగవంతుడిని వెతుకుతూ ఉంటారు.

మీకు తెలుసు - భక్తి మార్గంలో అందరికన్నా ఎక్కువ భక్తి ఎవరు చేస్తారు? తప్పకుండా ఎవరైతే మొదట పూజ్యులుగా ఉండేవారో, వారే మళ్ళీ మొదట పూజారులుగా, భక్తులుగా అవుతారు. ఇది కేవలం పిల్లలైన మీకు మాత్రమే తెలుసు. మీరే పూజ్యులు, మీరే పూజారులు అని పాడుతారు కూడా. కానీ పరమాత్మ తండ్రి స్వయమే పూజ్యునిగా-పూజారునిగా అవుతారని వారు భావిస్తారు. ఇదైతే తప్పు. తండ్రి వచ్చి పిల్లలను ఉన్నతంగా, మహిమా యోగ్యంగా తయారుచేస్తారు. కానీ అందరికీ స్వర్గం యొక్క జీవన్ముక్తి లభించదు. ఎప్పుడైతే మాయ బంధనాల నుండి ముక్తులుగా అవుతారో, అప్పుడు జీవన్ముక్తి లభిస్తుంది. జీవన్ముక్తి అనగా మాయ బంధనాల నుండి ముక్తి. అలాగని అందరూ సత్యయుగంలోకి వస్తారని కాదు. ఎవరైతే రాజయోగం నేర్చుకుంటారో, వారే సత్యయుగంలోకి వస్తారు. జ్ఞాన మార్గంలో ఎన్ని బంధనాల నుండి బయటపడాల్సి ఉంటుంది! మీరాకు ఇన్ని బంధనాలేమీ ఉండేవి కావు. ఆమె కేవలం ఏమి అనేవారంటే - శ్రీకృష్ణుడిని కలవాలి కావున పవిత్రంగా అవుతాను అని. మీరైతే శ్రీకృష్ణపురిలోకి వెళ్ళాలి. ఆ మీరా భక్త శిరోమణి. మీరు, ఏ విజయమాల అయితే పూజింపబడుతుందో ఆ విజయమాలలోని శిరోమణులు. భక్తుల మాల పూజింపబడదు. ఎవరైతే భారత్ ను స్వర్గంగా తయారుచేస్తారో వారి మాల పూజింపబడుతుంది. భక్తులు పిల్లలైన మీ మాలను పూజిస్తారు. మొదట రుద్రమాల, అది మళ్ళీ విష్ణుమాలగా అవుతుంది. మాల దేనితో తయారు చేయబడి ఉందో ఎవరికీ తెలియదు. కేవలం మాలను స్మరిస్తూ ఉంటారు. ఇప్పుడు మీరు భక్తుల మాలనైతే స్మరించరు. భక్తులు పిల్లలైన మీ మాలను స్మరిస్తారు. మీకు తెలుసు - మన విజయమాల తయారవుతుంది. మళ్ళీ మనమే స్వయం పూజారులుగా అయి మాలను తిప్పుతాము. మీరు రాజ్యం కూడా చేస్తారు, మళ్ళీ వెళ్ళి అందరికన్నా ముందు మీరే మాలను

తిప్పుతారు. మీ నుండే భక్తులు ఇంకా కూడా నేర్చుకుంటారు. మీరు విశ్వాన్ని స్వర్గంగా చేస్తారు.

తండ్రి రాజయోగాన్ని నేర్పిస్తారు - దానికి గీత అన్న పేరును పెట్టారు. ధర్మశాస్త్రానికి పేరైతే ఉండాలి కదా. జ్ఞానము కనుమరుగైపోయినా కానీ శాస్త్రాలైతే తయారవుతాయి కదా. శాస్త్రాలను తయారుచేసి దానికి శ్రీమత్ భగవద్గీత అన్న పేరును పెట్టారు. భక్తి మార్గము కొరకు గీతను తయారుచేస్తారు. ఆ గీత జ్ఞాన మార్గము కోసమేమీ కాదు. ఎన్ని గీతలను వినిపిస్తూ ఉంటారు! మీకు రాజయోగాన్ని నేర్పిస్తాము అని వారెప్పుడూ అనరు. భగవంతుడు రాజయోగాన్ని నేర్పించి వెళ్ళారు అని అంటారు. మళ్ళీ ఆ శాస్త్రాలను కూర్చొని చదువుతారు. ఇప్పుడు భగవంతుని ద్వారా సమ్ముఖంలో అదే గీతను విని మనం స్వర్గానికి యజమానులుగా అవుతాము. తండ్రి అంటారు - నేను పిల్లలైన మీకు ఒకేసారి రాజయోగాన్ని నేర్పించి రాజులకే రాజులుగా తయారుచేయడానికి వచ్చాను. ఎప్పటివరకైతే సద్గతిని ఇచ్చేవారు రారో, అప్పటివరకు భక్తి మార్గం యొక్క మహిమ తప్పకుండా జరుగుతుంది. ఎవరైతే కల్పక్రితం వచ్చి ఉంటారో వారే వచ్చి ఇది వింటారు. ఇంకా ఎంతోమంది తయారవ్వనున్నారు. సూర్యవంశీ-చంద్రవంశీ రాజధాని స్థాపనవుతుంది, మరి ఎంతమంది వస్తారు! అందుకే జ్ఞానం యొక్క వినాశనము జరగదు. షావుకారు ప్రజలు, సాధారణ ప్రజలు, దాస-దాసీలు మొదలైనవారు కూడా కావాలి కదా. ఎంత పెద్ద రాజధాని స్థాపనవుతుంది! సత్యయుగ రాజధాని ఎలా స్థాపనవుతుంది అనేది మనుష్యులకు ఏమైనా తెలుసా, ఒకవేళ ఇది తెలిసినట్లయితే వినిపించాలి. తండ్రినే మర్చిపోయారు. నిరాకార శివ భగవానువాచకు బదులుగా శ్రీకృష్ణ భగవానువాచ అని వ్రాసేసారు. శివ జయంతి తర్వాత వెంటనే శ్రీకృష్ణ జయంతి వస్తుంది. ఆ శ్రీకృష్ణుడు వైకుంఠనాథుడు. వారు కూర్చొని మిమ్మల్ని వైకుంఠనాథులుగా తయారుచేస్తారు. శ్రీకృష్ణుడిని మళ్ళీ ద్వాపరయుగంలోకి తీసుకువెళ్ళారు. భారత్ లోని జ్ఞానమనే దారము ఎంతగా చిక్కుబడిపోయి ఉంది!

ఇప్పుడు మంచి రీతిలో ధారణ చేసి నాలెడ్జ్ ఫుల్ గా అవ్వాలి. మేము ఎన్ని మార్కులతో పాస్ అవుతాము అన్నది చూడాలి. ఇప్పుడు పాస్ అయితే కల్పకల్పాంతరాలూ పాస్ అవుతారు. గృహస్థ వ్యవహారంలో ఉంటూ చదువుకోవాలి. ఇలా వృద్ధులు, పతి-పత్ని, కోడలు మొదలైనవారంతా వచ్చి చదువుకోవడము అనేది ఎక్కడా జరుగదు. శాస్త్రాలను కూడా ఇలా చదవరు. మాతలకైతే - మీరు శాస్త్రాలు చదవకూడదు అని అంటారు. పురుషులే పండితులుగా అయి చదువుతారు. ఇక్కడ ఎవరెవరు చదువుకుంటారో చూడండి! ఎటువంటి వృద్ధ మాతలు వస్తారు! ఇది అద్భుతం కదా. గృహస్థ వ్యవహారంలో ఉంటూ కమలపుష్ప సమానంగా పవిత్రంగా ఉంటూ రాజయోగాన్ని నేర్చుకోవాలి. గాడ్ ఫాదర్లీ స్టూడెంట్స్ గా అవ్వాలి. దీని పేరే ఈశ్వరీయ బ్రహ్మకుమార-కుమారీల కాలేజి. ఈశ్వరుడు బ్రహ్మ ద్వారా చదివిస్తున్నారు. విష్ణువు నాభి నుండి బ్రహ్మ ఏమైనా వెలువడ్డారా. దానిని పరమపిత పరమాత్ముని నాభి అనే అంటారు. బీజరూపుడు శివబాబా కదా. వారి నుండి బ్రహ్మ, విష్ణు, శంకరులు వెలువడ్డారు. ముగ్గురి అర్థము వేర్వేరు. తప్పకుండా విష్ణువుకు ఎల్లప్పుడూ లక్ష్మిని చూపిస్తారని ఇప్పుడు పిల్లలైన మీరు అర్థం చేసుకుంటారు. నర-నారాయణుని మందిరంలో కూడా వారిని చతుర్భుజునిగా చూపించారు. నారాయణుడు ఉంటే వారితో పాటు లక్ష్మి తప్పకుండా ఉంటారు. నరుడు-నారాయణుడు, నారి-లక్ష్మి. నర-నారాయణులకు 4 భుజాలను చూపిస్తారు. నారాయణుడిని వేరుగా, లక్ష్మిని వేరుగా చూపిస్తే రెండు-రెండు భుజాలను చూపించాలి. ఈ విధంగా నియమానుసారంగా మందిరాలను తయారుచేయాలి. కానీ పాపం నర-నారాయణుని మందిరం నుండి ఏమీ అర్థం చేసుకోరు. నర-నారాయణునితో పాటు లక్ష్మిని కూడా చూపిస్తారు. దీపావళి నాడు మహాలక్ష్మిని పూజిస్తారు. మాతలకు ఎంత మహిమ ఉంది! జగదంబకు చాలా మహిమ ఉంది. అంబ ఎంతో మధురంగా అనిపిస్తారు ఎందుకంటే ఆమె కుమారి. వీరు అధర్ కుమార్. కావున కుమారీలకు భారత్ లో చాలా గౌరవము ఉంది. కానీ ఆ మహత్వం గురించి తెలియనే తెలియదు. జగదాంబకు ఎంతో గౌరవం ఉంది. తండ్రికి అంత లేదు. తండ్రి వచ్చి మాతలను ఉన్నతంలోకి తీసుకొచ్చారు. కావున ధైర్యవంతులుగా అవ్వాలి. పులిపై స్వారీ చేసేవారిగా ఉండాలి. అత్యాచారాలు జరుగుతాయి. కానీ తండ్రికి చెందినవారిగా అయ్యారు కావున ధరణిని వదలాల్సి వచ్చినా ధర్మాన్ని వదలకండి. పవిత్రంగా అయి ఉన్నత పదవిని తప్పకుండా పొందాలి. మీరా కూడా పవిత్రంగా అయ్యారు కదా. తండ్రి కుమారీలకు ఈ విధంగా చెప్తారు - మేము పవిత్రంగా అయి వైకుంఠానికి యజమానులుగా అవ్వాలని అనుకుంటున్నాము అని చెప్పండి. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సత్యమైన వారసులుగా అయ్యేందుకు తెలివైనవారిగా అవ్వాలి, చదువును మంచి రీతిలో ధారణ చేసి నాలెడ్జ్ ఫుల్ గా అవ్వాలి. తండ్రి సమానంగా మహిమాయోగ్యులుగా అవ్వాలి.

2. విజయమాలలో శిరోమణులుగా అయ్యేందుకు మాయ బంధనాలను తెంచుతూ వెళ్ళాలి. చాలా-చాలా ధైర్యవంతులుగా అయి పవిత్రంగా తప్పకుండా అవ్వాలి.

వరదానము:- కోరికల రూపీ మృగతృష్ణ వెనుక పరుగులు తీసేందుకు బదులుగా సత్యమైన సంపాదనను జమ చేసుకునే ఇచ్ఛా మాత్రం అవిద్యా భవ

చాలా మంది పిల్లలు ఏమని ఆలోచిస్తారంటే - ఒకవేళ మా పేరుతో లాటరీ వచ్చినట్లయితే మేము యజ్ఞంలో ఉపయోగిస్తాము అని. కానీ అటువంటి ధనము యజ్ఞములో ఉపయోగపడదు. చాలా సార్లు కోరిక అనేది స్వయానికి ఉంటుంది కానీ లాటరీ వస్తే సేవ చేస్తాము అని అంటారు! కానీ ఇప్పటి కోటీశ్వరులుగా అవ్వడము అనగా సదా కోసం కోట్లు పోగొట్టుకోవడము. కోరికల వెనుక పరుగు తీయడమంటే అది మృగతృష్ణ వంటిది, అందుకే సత్యమైన సంపాదనను జమ చేసుకోండి, హద్దు కోరికల నుండి ఇచ్ఛా మాత్రం అవిద్యగా (కోరిక అంటే ఏమిటో తెలియనివారిగా) అవ్వండి.

స్లోగన్:- విఘ్నాలను విఘ్నాలకు బదులుగా ఆటగా భావిస్తూ నడుచుకున్నట్లయితే ఆటలో నవ్వుతూ, పాడుతూ పాస్ అయిపోతారు.